## 530 *O Chirstians leagued together*

1. ఓ క్రీస్తు భక్తులారా
నీతి నిమిత్తము
పోరాడ కవచంబు
ను ధరించుడి
శక్తుండు సైన్య ప్రభు
వు, శాంతిరాజుకు
అపారసేవ జేయ
అర్పణ యైతిమి.
॥జోహారు, రక్షకుండ!
నీ మార్గమందున
విజయగృహ దైవ
పురంబు బోదుము ॥
2. పదండి ముందుకంచు
నాదంబు చేయుడు
స్వార్థంబు గెల్వవలె
సాగిపోదము
హర్షంబులేని యాత్మ
లెన్నెన్నో చూడుడు
ఈ ఘోరయుద్ధమున
కందరి గూర్చుడు.
3. క్రీస్తే మా నాయకుండు
అటంచు దెల్పగ
మా హృదయంబునందు
సంతోష శాంతిసేద లు కల్గునప్పుడు
సిల్వధ్వజము!
ఈ లోకమేలులన్ని
దీవెన నొందును.

## 531 *Be not swift to take offence*

1. రేగత్వరపడకు
ఓర్చుకో
కోపి గోడుజెందును
ఓర్చుకో
నీ కన్యాయమయినను
కన్ను లెఱ్రజేయకు
శాంత మొందు మెప్పుడు
ఓర్చుకో.
2. ఎవ్వఁడేని తిట్టిన
ఓర్చుకో
మేలుఁజేయు కీడుకు
ఓర్చుకో
లోకమందు సుఖము
కొంతసేపు నుండును
కోపమేలఁ జేతువు?
ఓర్చుకో.
3. నీవు కీడునొందఁగా
ఓర్చుకో
ప్రతి కీడుఁ జేయకు
ఓర్చుకొనియుండుము
అంత సరియగును
నీకు జయముందును
ఓర్చుకో.

అను : బర్నార్డ్ లూకన్

# క్రైస్తవ బాలలు

## 532 యేసునకు స్తుతి

రా -ముఖారి (చాయ : దినదినమునకు దిక్కు నీవే) తా-ఆది

చేతులెత్తి వందనములు -చేతు మిపుడే యేసు నీకు = రాతిరి పగ లందు మమ్ముఁ - బ్రీతితోఁ గాపాడు యేసు ॥చేతు॥

1. సుఖమైనట్టి నిద్ర మమ్ము - నొందఁజేసి రాత్రియందు = సకల మేలు లంద జేయు - స్వామి యేసుక్రీస్తూ నీకుఁ ॥జేతు॥
2. అన్నవస్త్రములను మాకు - నన్ని వేళలందు నిచ్చి = కన్న తండ్రివలెను బెంచు - చున్న యేసుస్వామీ నీకే ॥చేతు॥
3. విద్యా బుద్ధులన్ని యిచ్చి - వింత వింత వరము లిచ్చి = పెద్దల దయలోనుమమ్ముఁ - బెంపారఁ జేయు మేసయ్యా ॥చేతు॥
4. చిన్నవారి స్నేహితుడుగ - నున్న యేసుస్వామీ నీకు = ఎన్నో వేల స్తోత్రంబులు - నిలలో నెపుడు కలుగుగాక ॥చేతు॥

- నరెళ్ల సమూయేలు సుబ్బయ్య

## 533 స్తుతి గానము

రా -జంఝూటి (చాయ : పరములోన బరములోన) తా-చాపు

చిన్నబిడ్డల విన్నపముల - నెన్నడైన త్రోయక - పన్నుగ విను కన్న తండ్రిని- సన్నుతింప జేరరే ॥చిన్న॥

1. భూమి మీద మానవునిగా - స్వామి ఉండినప్పుడు - ప్రేమతో అనేక మంది - పిల్లల దరి జేర్చెను ॥చిన్న॥
2. చెంత జేర్చి చిన్న పిల్లల - చేతులుంచి వారిపై - ఎంతో దయతో నాశీర్వ - దించె యేసు వారిని ॥చిన్న॥